




*15*

# విలువలు ముఖ్యమా.. ఇంతకీ ఎవరి విలువలు?

ప్రతీ మరణం ముందు, వెనుకా ఉండేది నిశ్శబ్దమే అని అరుణ్ సాగర్ రాసిన వాక్యం అయనకి నివాళిగా, టీవీ లో వేసిన ప్రోగ్రాం లో వేసారు. అరుణ్ గారు వెళ్ళిపోయిన తర్వాత సోషల్ మీడియా కాలర్ ట్యూన్ల ధ్వనులు, మరణఘంటికా రణగొణ ధ్వనులు.

వేల్యూ జడ్జ్ మెంట్లు, అందరూ అందర్నీ అనుకొనే వింత నాటకాలు.. అరుణ్గారు అనే కాదు, ఎవరు చనిపోయినా, ఈ మధ్య ఇలాంటివి ఎక్కువ అవుతున్నాయి.

దీనివల్ల వొక లాభం ఉంది. మనలో ఉన్న ద్వైదీభావాలు మాని, మనిషి మరణం తర్వాత, బ్లాక్ అండ్ వైట్ లో చూడటం మొదలు పెడతాం. అది మనల్ని మనం చెక్ లో పెట్టుకొనేందుకు పనికొస్తుంది.

ఎవరూ మాట్లాడని విషయాలు, మాట్లాడటం వొక ఫేషన్ లాంటి పాషన్.. ఒక సెలబ్రిటీ మరణం తర్వాత, రూమర్ మిల్స్ , స్పీడ్ గా వర్క్ లోకి వస్తాయి. ఇది ఇలా అంట కదా , అది అలా అంట కదా .. అని, కానీ..

కవులు, రచయితలూ ఏవీ కాని మామూలు మనుషులకి జీవితం మామూలుగానే ఉంటుంది. వాళ్లకి, రోజువారీ జీవితంలో ఉన్నంత భద్రత ఇంక దేనిలోనూ ఉండదు.  వాళ్ళ చిన్ని చిన్ని జీవితాలే ఈ కవులూ, రచయితలూ రాసేదీ , ఇన్ఫ్లుయెన్స్ చేసేదీనూ. అందుకే , రాసేది ఏదైనా, రచించేది ఏదైనా. జనంలోకి వెళ్ళటం ముఖ్యం.

ఇకపోతే, విలువల గురించి. చాలా రకాల మాటలు ఉంటాయి, విలువల గురించి. అవి ఉండటం గురించి, లేదా లేకపోవటం గురించి కూడా. బ్రతికున్నప్పటి కంటే కూడా, చనిపోయిన తర్వాత ఎక్కువ నిజాలు బయటకి వస్తాయి. అప్పటిదాకా మాట్లాడనివీ, కన్వీనియెంట్ గా కప్పెట్టేసేవీ.

కొన్ని నిజాలు, మరెక్కువ అబద్ధాలూ అన్నీ కలిపి రౌండ్లు కొడుతూ ఉంటాయి. ముఖ్యంగా విలువల గురించి, ఏది తప్పు ? ఏది వొప్పు? లాంటి వాటి నుండి, బ్లాకు అండ్ వైట్ జమానా నుండి  కలర్ లో పడిపోయిన వలువల్లా, విలువలు మారుతూ ఉంటాయి. " మంచివాళ్ళే, అలా తిరగకపోతే, ఇలా తాగకపోతే ..!" వొక మేధావి, కవి, రచయిత, లేదా నటుడు, ఎవరైనా సరే, ( ఇందులో జెండర్ లేదు, ఇవే విషయం గుర్తుంచుకోవాలి) చనిపోయిన తర్వాత ఇవన్నీ ఎందుకు చెప్తారు? వాళ్ళు బ్రతికున్నప్పుడు వాళ్ళ తప్పులు ఎత్తి చూపరు, కానీ చనిపోయిన తర్వాత భారీ నివాళితో పాటు, ఇది ఇలా జరిగుంటే బాగుండేది, అది అలా జరిగి ఉంటె, ఇంత గొప్ప, సాహిత్యమో, సంగీతమో ఏదో వొకటి వచ్చి ఉండేది అంటారు. అదే నాకు అర్ధం కాదు. కనీసం దగ్గర వాళ్ళు కూడా, చెప్పరా? ఈ శరీరం అనే టెంపుల్ సరిగ్గా

ఉండాలన్నా.. ఆరోగ్యం అనే, ఫౌండేషన్ ఉండాలి కదా! ఇవేవీ లేకుండా, జన్యుపరంగా వచ్చే జబ్బుల గురించీ, కేన్సర్ లాంటి వాటి గురించి అయితే, మనం ఏమీ చేయలేం.

కానీ.. ప్రపంచంలో జరుగుతున్న అత్యాచారాల గురించి, బాధపడిపోయే మనుషులు, తమ తమ శరీరాలపై మనసులపై, చేసుకుంటున్న స్వీయగాయాలని పట్టించుకోరు. ఇంకొంచం ఎక్కువ చేసుకుంటారు.. కోతి పుండు బ్రహ్మరాక్షసి లా ..

ఏ విలువలూ అక్కర్లేదు. అనుకోవటం, మనిషిలోని అభద్రతని సూచిస్తుంది. నేనిలా ఉన్నాను, ఇన్ని తప్పులు నా శరీరం మీద, మనసుమీద స్వయంగా చేసుకున్నాను. వొక త్రెషోల్డ్ దాటి ఉన్నాను, నాతో పాటు ఎవరు ఈ జర్నీలో ఉన్నారు అని వెతుక్కొనే చివరి ప్రయత్నం.. ఈ ఓపెన్ విలువలవాదం...అందుకే ప్రతీ సెలబ్రేటెడ్ మరణ ఘంటికా, మిగతా వాళ్లకి కనపడే ..వాళ్ళ వాళ్ళ భవిష్యత్ ప్రమాద సూచిక..!

అసలుకే, ఈ మాడ్రన్ జీవితాల గందరగోళంలో వదిలించుకోలేని స్ట్రెస్, తగిలించుకున్న బీపీ, షుగర్లు కవచ కుండలాలైతే ఇంక ఆరోగ్యం కూడా పట్టించుకోకపోతే, జీవితం కర్ణుడి శాపంలా కాదా..?

ఆలోచించండి.. మళ్ళీ కలుద్దాం వచ్చే నెలలో ..

*( కొనసాగింపు వచ్చేనెలలో)*

Post your comments